ENADU

12.6 MAI 2020 12.6 MAY 2020

## మద్యం దుకాణాల వద్ద ఏర్పాట్ల తనిఖీ

**యానాం:** పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో సోమవారం మద్యం అమ్మకాలు మొదలవడంతో ఇక యానాంలోనూ విక్రయాలకు ప్రభుత్వం అనుమతిస్తుందన్న భావిస్తున్న దుకాణదారులు అమ్మకాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడి 21 మద్యం దుకాణాల వద్ద భౌతికదూరం అమలుకు నిర్మించిన బ్యారికేడ్లు, శానిటైజర్లు, సీసీ కెమెరాలు, మైకు సెట్లు తదితర ఏర్పాట్లను యానాం డిప్యూటీ తహసీల్దారు సత్యనారాయణ, ఇతర సిబ్బంది సోమవారం పరిశీలించారు. మద్యం దుకాణాలలో పని చేసే సిబ్బందికి కరోనా సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మద్యం కొనుగోలుకు భారీగా జనం తరలివస్తే నియంత్రించడానికి తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులు చర్చించారు.

**యానాం :** యానాం ప్రాంతానికి చెందిన 400 ముస్లిం కుటుంబాలు ఈద్ ఉల్ ఫితర్ పండుగను జరుపుకొన్నాయి. ఇళ్లవద్దే ప్రార్థనలు చేసుకున్నారు.

**యానాం:** గోపాల్‌నగర్ రోడ్డులోని సిరీస్ ఫ్యాక్టరీ నివాససముదాయంలోని కుటుంబాలకు మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ పెండెం సూర్యప్రకాష్ సోమవారం కిరాణా సామగ్రి కిట్లను పంపిణీ చేశారు.

## అనుమతి లేనివారికి యానాంలో ప్రవేశం లేదు

**యానాం:** తూర్పు గోదావరి జిల్లాలో కరోనా వైరస్ కేసులు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో యానాంలో ముందస్తు అనుమతి లేనివారికి ప్రవేశం లేదని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా స్పష్టం చేశారు. సోమవారం నుంచి ఓటరు గుర్తింపు కార్డులున్న స్థానికులు, ఇతర ప్రాంతాల్లో ఉద్యోగ విధుల్లో ఉన్నవారిని మాత్రమే యానాం వచ్చి వెళ్లేందుకు అనుమతిస్తున్నామని, ఇతరులను సరిహద్దుల నుంచి వెనక్కి పంపేస్తున్నామని ఆయన విలేకరులకు తెలిపారు. ద్రాక్షారామరోడ్డులోని వైఎస్ఆర్ చెక్‌పోస్టును శివరాజ్‌మీనా తనిఖీ చేశారు. గుర్తింపు కార్డుల తనిఖీ నిమిత్తం ఏర్పాటు చేసిన కంప్యూటర్ల పనితీరును పరిశీలించి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు.

6 MAY 2020

ANDHRA JYOTHI

## ఓటు గుర్తింపుకార్డు ఉంటేనే అనుమతి

యానాం: స్థానిక ఓటు గుర్తింపుకార్డు, అత్యవసర సేవల పాస్ ఉంటేనే యానాంలోకి అనుమతి ఇస్తామని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలిపారు. యానాం చెక్‌పోస్టుల వద్ద పరిస్థితిని ఆయన సమీక్షించారు. అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారిని అధికారులు వెనక్కి పంపారు.

PRAJA SAKTHI

12 6 MAY 2020

## చెక్‌పోస్టుల వద్ద ఆంక్షలు కఠినతరం

**యానాం :** తూర్పుగోదావరి జిల్లాలో కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో యానాం చెక్ పోస్టులు వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశామని ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా తెలిపారు. యానాం వాసులు రాకపోకలు సాగించాలంటే స్థానికతను నిరూపించే కార్డులను చెక్‌పోస్టుల వద్ద చూపించాలన్నారు.

## పసుపురంగు కార్డులకు ఉచిత బియ్యం

**యానాం :** యానాంలో లాక్ డౌన్ సమయంలో ఎరుపురంగు రేషన్ కార్డుదారులకు ఇచ్చిన విధంగానే పసుపు రంగు రేషన్ కార్డుదారులకు ఉచితబియ్యం పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు ఎల్‌జి కిరణ్ బేడీ ఆమోదం తెలిపారు. నెలకు 5 కేజీల చొప్పున మూడునెలల కాలానికి బియ్యం, కేజీ కందిపప్పు ఉచితంగా ఇవ్వనున్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపు తగదు

**యానాం :** విద్యుత్ ఛార్జీలను తక్షణం ఉపసంహరించుకోవాలని యానాం వర్తక సంఘం అధ్యక్షుడు నల్లా వెంకన్న సోమవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏకపక్షంగా విద్యుత్ ఛార్జీలు పెంచడం అన్యాయమని వారన్నారు.

SAKSHI 26 MAY 2020



యానాం-ఏపీ సరిహద్దుల్లో చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న ఆర్ఏఓ శివరాజ్‌మీనా

## అప్రమత్తంగా ఉండాలి

యానాం: లాక్‌డౌన్ నేపథ్యంలో యానాం-ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టులను పరిపాలనాధికారి శివరాజ్‌మీనా సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నల్లచెరువు ప్రాంతంలో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టును తనిఖీ చేసి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా యానాంలోనికి ప్రవేశించే ఏపీ తదితర ప్రాంతాల వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. యానాంలోనికి రావాలంటే సంబంధిత వ్యక్తి ఆధార్ కార్డు గాని ఫోటో ఓటర్ ఐడీ కార్డు గాని వెంట ఉండాలని స్పష్టం చేశారు. సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలని పూర్తివివరాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో కోవిడ్ పాజిటివ్ కేసులు పెరుగుతుండడంతో యానాం పాలనాయంత్రాంగం సైతం అప్రమత్తమయింది. దీంతో చెక్‌పోస్టుల వద్ద పోలీసు బందోబస్తు కొనసాగుతోంది.

## నిత్యావసర వస్తువులు, దుప్పట్లు పంపిణీ



మెట్టకూరులో దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

యానాం: లాక్‌డౌన్‌తో ఇబ్బందులు పడుతున్న పేదలకు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు సోదరుడు, ప్రముఖ సోషల్‌వర్కర్ మల్లాడి సత్తిబాబు యానాంలో సోమవారం నిత్యావసర వస్తువులను అందజేశారు. పాత్రికేయులకు నిత్యావసరాలను ఆయన పంపిణీ చేశారు.

మెట్టకూరు ఆదిఆంధ్రపేటలో 100 మంది పేదలకు సోమవారం సలాది కల్యాణ మండపం అధినేత సలాది రామానాయుడు దుప్పట్లును పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇసుకపట్ల పాపారావు, పాము సత్యనారాయణ, ఎలిపే రామకృష్ణ , నక్కల సత్యనారాయణ పాల్గొన్నారు.

## పుదుచ్చేరిలో 29కి చేరిన పాజిటివ్ కేసులు

యానాం: పుదుచ్చేరివ్యాప్తంగా కోవిడ్ పాజిటివ్ కేసులు 29కి చేరుకున్నాయని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు సోమవారం విలేకరులకు తెలిపారు. సోమవారం కొత్తగా 5 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయని అన్నారు. ఇప్పటివరకు 12 మంది కోలుకుని డిశ్చార్జి అయ్యారని తెలిపారు. ముఖ్యంగా గత 10 రోజులుగా పాజిటివ్ కేసులు పెరగడానికి కారణం ఎక్కువగా విదేశాలనుంచి రెడ్ జోన్లనుంచి చాలామంది వ్యక్తులు రావడమేనని అన్నారు. దీంతో రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టులను పటిష్టవంతం చేసినట్లు తెలిపారు.

## విద్యుత్తు చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

యానాం: యానాంలో పెంచిన విద్యుత్తు చార్జీలను పుదుచ్చేరి ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని యానాం వర్తక సంఘం అధ్యక్షుడు నల్లా వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రెండు నెలల నుంచి కొనసాగుతున్న లాక్‌డౌన్‌తో యానాంలో వ్యాపారాలు స్తంభించిపోయి తీవ్రంగా నష్టపోయారని, ఈ నేపథ్యంలో విద్యుత్తు బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ఇవేమి పట్టించుకోకుండా ఏకపక్షంగా విద్యుత్తు చార్జీలు పెంచడం అన్యాయమని చిన్న, మధ్యతరహా వ్యాపారులు పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పసుపురంగు కార్డులకు ఉచితబియ్యం

యానాం: యానాంలో లాక్‌డౌన్ సమయంలో ఎరుపురంగు రేషన్ కార్డుదారులకు ఇచ్చిన విధంగానే పసుపు రంగురేషన్ కార్డుదారులకు ఉచితబియ్యం పంపిణీ చేయడానికి సంబంధించిన ఫైలును ఎల్జీ కిరణ్ బేడీ సోమవారం ఆమోదించారు. దీంతో నెలకు ఐదు కేజీల చొప్పున మూడునెలల కాలానికి బియ్యం, కేజీ కందిపప్పు ఉచితంగా ఇవ్వనున్నారు. పుదుచ్చేరి, మాహే, యానాం, కారైకల్ వ్యాప్తంగా ఉన్న లక్షా60వేల పసుపురంగు రేషన్ కార్డుదారులు లబ్ధిపొందనున్నారు. ఆ విధంగా రూ.5.28కోట్ల మేర పంపిణీకి ఖర్చు చేయనున్నారు.